బయో ఆసియా...
ఆవిష్కరణలు అదుర్స్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభమైన లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ ఫోరమ్ బయో ఆసియా సదస్సు 22వ ఎడిషన్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ ట్రేడ్ షో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పలు స్టాల్స్‌ను పరిశీలిస్తే..

ప్రయోగాలకు ఎలుకలు అందిస్తాం



వ్యాక్సిన్‌లు లేదంటే ప్రాణ రక్షక ఔషధాల పనితీరును ముందుగా పరీక్షించేది మానవ జన్యు నిర్మాణానికి దగ్గరలో ఉన్న ఎలుకలు, కోతులు వంటి వాటి పైనే. ప్రీ క్లినికల్ ట్రయల్స్‌కు ఇప్పటికీ ఎలుకలపై ఆధారపడుతుంటారు. నిర్దిష్టమైన సమస్యను లక్ష్యంగా చేసుకుని ప్రయోగాలు చేసే కంపెనీల కోసం ఎలుకలలో జన్యు పరివర్తన చేసి ఇచ్చే సంస్థ జనీవర్ ల్యాబ్స్. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. ప్రస్తుతం మనిషి కాలేయానికి దగ్గరగా ఉండే రీతిలో కాలేయం కలిగిన ఓ ఎలుకను అభివృద్ధి చేశామని, కాలేయ వ్యాధులపై పరిశోధనలకు ఇది తోడ్పడుతుందని ఆ సంస్థ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ హెడ్ లిలీ పేర్కొంటున్నారు. బెంగళూరులో పదేళ్లుగా ఉంటున్న ఆమెకు హైదరాబాద్‌లోని పలు కంపెనీలకు సైతం తాము వీటిని సరఫరా చేశామంటున్నారు.

ప్రొటీన్ సీక్వెన్సింగ్‌ను సులభంగా చేస్తోంది



ప్రొటీన్ సీక్వెన్సింగ్ అనేది చాలా వరకూ ఫార్మా ల్యాబ్‌లతో పాటుగా డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లలోనూ కనిపిస్తుంది. గతంలో ప్రొటీన్ సీక్వెన్సింగ్ చేయాలంటే సమయం, ఖర్చుతో కూడుకోవడంతో పాటుగా ఫలితాలపై కూడా సందేహం ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్యలకు చెక్ పెడుతూ ప్లాటినం ప్రొటీన్ సీక్వెన్సర్ తీసుకువచ్చామంటున్నారు క్వాంటమ్ డాట్ ఎస్ఐ ప్రతినిధులు. దీనికోసం ప్రత్యేకంగా ల్యాబ్ అవసరం లేదని, నైపుణ్యం కూడా పెద్దగా అవసరం లేదంటున్నారు.

స్మార్ట్ రీయూజబుల్ నోట్ బుక్



ఏఐతో పనిచేసే స్మార్ట్ రీ యూజబుల్ నోట్ బుక్‌ను విడుదల చేసింది క్వాడ్రిక్ ఐటీ సంస్థ. టీ హబ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థ రీనోట్ ఏఐ పేరిట దీనిని విడుదల చేసింది. మీరు మీ నోట్స్‌తో మాట్లాడే అవకాశం కల్పించే ఈ రీనోట్, మీకు కావాలనుకుంటే అదనపు సమాచారం కూడా అందిస్తుంది. ఈ నోట్‌బుక్ వాటర్‌ప్రూఫ్, చిరగదు. డాటా ఎప్పటికీ మీ బుక్‌లోనే ఉంటుంది. దీని ధర రూ.999. కానీ, ఆఫర్‌లో భాగంగా రూ.499 అందిస్తున్నారు.

ప్యాకేజింగ్‌లోనూ పర్యావరణ పరిరక్షణ

వ్యాక్సిన్‌ల ప్యాకేజింగ్‌లకు ఉష్ణోగ్రత నియంత్రణ తప్పనిసరని ప్లానెట్ ప్రొటెక్టర్ సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఊలుతో తయారుచేసిన ప్యాకేజింగ్ బాక్స్‌లను వీరు బయో ఆసియా సదస్సులో భాగంగా ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతానికి ఆస్ట్రేలియాలో మాత్రమే కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ తమ మలి మజిలీగా హైదరాబాద్‌ను ఎంచుకుంది. త్వరలోనే ఇక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుందని సంస్థ ప్రతినిధి నమిత బంకా తెలిపారు.

డీఎన్ఏ ప్రొఫైలింగ్ అందుబాటులోకి : ఏజిలెంట్ టెక్నాలజీ

మన శరీరం పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే డీఎన్ఏ ప్రొఫైలింగ్ చేయించుకోవాలి. ఇలా చేయడం ద్వారా రాబోయే ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించడం, చికిత్స అందించడం సులభతరం అవుతుంది. ఏజిలెంట్ టెక్నాలజీ డీఎన్ఏ విశ్లేషణకు అవసరమైన యంత్రాలను సమకూర్చుతుంది. వీటిని ప్రముఖ ఆస్పత్రులు, పరిశోధన సంస్థలకు అందిస్తున్నాం.

ఫార్మా, క్లినికల్ ట్రయల్స్‌లో ఏఐ సహకారం : కోగెనిక్ ఏఐ

కృత్రిమమేథ సహకారంతో ఫార్మా రంగంలో ఔషధాల తయారీ, క్లినికల్ ట్రయల్స్ పరిశోధనలను సులభంగా నిర్వహించే అవకాశాన్ని కోగెనిక్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఔషధాల తయారీతోపాటు వాటి వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితాలను కృత్రిమ మేథ ద్వారా గణించి, ప్రభుత్వ నిబంధనలకు తగిన విధంగా నివేదికను రూపొందించే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు సంస్థ కో ఫౌండర్ రోమేష్ సేత్ తెలిపారు.


ఎక్కడికైనా తీసుకెళ్లగలిగే ఈజీ సర్వర్ రూమ్



ఐటీ, ఫార్మా సంస్థలు తమ కంప్యూటర్లను, అందులో ఉన్న సమాచారాన్ని భద్రపరుచుకునేందుకు సర్వర్లు కీలకం. వెర్టివ్ సర్వర్ రూమ్‌ను అన్ని భద్రత ఏర్పాట్లతోపాటు సులభంగా ఒకచోట నుంచి మరో చోటికి తీసుకెళ్ల వచ్చని తయారీ దారులు తెలిపారు. ప్లగ్ అండ్ ప్లే తరహాలో సర్వర్ రూములు రూపొందిస్తున్నామని, ఆయా సంస్థలకు అవసరమైన విధంగా కస్టమైజేషన్ చేసి అందిస్తామన్నారు.

రూ.4,030 కోట్లతో
రతన్‌టాటా రోడ్డు

- 41.50 కిమీల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి
- 28వ తేదీ నుంచి టెండర్లు



రతన్ టాటా రోడ్డు (చిలకపచ్చ రంగులో ఉన్న గీత)

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్‌లోని రావిర్యాల(టాటా ఇంటర్ చేంజ్) నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా ఆమన్‌గల్ వద్ద ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారికి రాష్ట్ర ప్రభుత్వం రతన్‌టాటా రోడ్డుగా పేరు పెట్టింది. ఈ రోడ్డును రూ.4,030 కోట్లతో నిర్మించనున్నారు. 41.50 కి.మీ.ల పొడవు ఉండే ఈ రతన్ టాటా రహదారి నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో రూ.1,665 కోట్లతో ఓఆర్ఆర్ రావిర్యాల(టాటా ఇంటర్‌చేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.2 కి.మీ దూరం రోడ్డు నిర్మాణం చేపడతారు. రెండోదశలో రూ.2,365 కోట్లతో మీర్‌ఖాన్‌పేట(ఫ్యూచర్‌సిటీ) నుంచి ఆర్ఆర్ఆర్ (ఆమన్‌గల్) వరకు 22.30 కి.మీ దూరం రహదారి నిర్మాణం చేయనున్నారు. ఈ రహదారి నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం హెచ్ఎండీఏకు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) సంస్థలకు అప్పగించింది. ఈ నేపథ్యంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను ఫిబ్రవరి 28 నుంచి స్వీకరిస్తామని హెచ్ఎండీఏ మంగళవారం ప్రకటించింది. టెండర్ వివరాలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. సాంకేతిక బిడ్లను మార్చి 21న తెరుస్తామని హెచ్ఎండీఏ వెల్లడించింది.



టీవీఆర్‌నగర్‌లోని ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరీ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పూజలు



బాలానగర్ కల్యాణ్‌నగర్‌లోని ..



ఫతేనగర్ శివాలయంలో..

శైవక్షేత్రాలు ముస్తాబు

నేడు శివరాత్రి పర్వదినం

- తెల్లవారుజాము నుంచే విశేష పూజలు
- భారీగా తరలిరానున్న భక్తజనం
- ముమ్మర ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహ శివరాత్రి వేడుకలకు కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. వివేక్‌నగర్ పరిధిలోని టీవీఆర్‌నగర్‌లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గొట్టిముక్కల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కనుల పండువగా ఉత్సవాలు జరుగుతున్నాయి. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్, ఆరో ఫేజ్, గోవర్ధనగిరి కొండ, కేపీహెచ్‌బీ మూడో రోడ్డులోని శివాలయం, వసంతనగర్‌లోని విశ్వనాథ ఆలయం, ఏడో ఫేజ్‌లోని ఆలయం, కైత్లాపూర్ గ్రౌండ్‌లో శివయ్యకు రుద్రాభిషేకాల కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రి జాగారం చేసే వారికి ఆలయాల వద్ద ప్రసాదాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా మల్లికార్జునస్వామికి పూజలు

బాలానగర్: బాలానగర్ డివిజన్ కల్యాణ్‌నగర్ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలకు నేతలు విచ్చేసి పూజలు నిర్వహించారు.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావును స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

కల్యాణం...

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలో మహాశివరాత్రి ముందస్తు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణంలో పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మేకల రమేశ్, దేవాలయ ఆలయకమిటీ ఛైర్మన్ నాగేశ్వర్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు భాస్కర్, వెంకట్‌రావు, శ్రీమతి శారద, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పూజల్లో కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేష్, నాయకులు



పూజలు చేస్తున్న పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు రమేశ్

మహా శివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలకరించారు. ఆ మేరకు బుధవారం తెల్లవారుజాము నుంచే దేవతా మూర్తులకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో శివాలయాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు.. తాగునీరు, మజ్జిగ పంపిణీకి సిద్ధమయ్యాయి.

లింగమయ్యకు అభిషేకం



సాయిబాబానగర్ లింగమయ్య స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మహ శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లింగమయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సాయిబాబానగర్ కాలనీలో ఉన్న స్వామికి అభిషేకాలు చేశారు. అర్చకుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్

- ఇదే మా విధానం
- గంజాయి అమ్మినా.. కొన్నా కేసు
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం, స్మోకింగ్‌కు కౌన్సెలింగ్ ..
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో నూతన ఎస్‌హెచ్‌వో పెనుగొండ్ల రాజేష్

ఇంటర్వ్యూ...



కేపీ హెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పోలీస్ ఉన్నది ప్రజల కోసం.. ఆపత్కాలంలో కాల్ చేస్తే అండగా ఉంటాం. ఇటీవల సైబర్ మోసాలు పెరిగిపోయాయి. అప్రమత్తత కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అలాగే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్ మా విధానమని స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌హెచ్‌ఓ)గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న పెనుగొండ్ల రాజేష్ మంగళవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలిపారు. ఆయన మాటల్లోనే..

ప్రశ్న : బహిరంగ ప్రదేశాల్లో మద్యం, స్మోకింగ్ చేస్తే, గంజాయి అమ్మిన, కొన్నా తీసుకునే చర్యలు?

ఎస్‌హెచ్‌వో : బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్ తాగినా, మద్యం సేవించినా పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నాం. గంజాయి అమ్మినా, కొన్నా కేసు బుక్‌చేసి కోర్టు ముందు హాజరు పరుస్తాం.

ప్ర: న్యూ సెన్స్ ఫిర్యాదులపై మీ స్పందన?

ఆఫీసర్ : సంతోషకరంగా చేసుకునే వేడుక ఏదైనా సరే మంచిదే. అతి కాకుండా చేసుకోవాలని సూచిస్తున్నాం. మార్గంలో రాకపోకలు చేసే వారిపై అసభ్యంగా ప్రవర్తించడం చేస్తే కేసు బుక్ చేస్తాం.

ప్ర: హిజ్రాల ఆగడాలపై ...?

ఆఫీసర్ : : గృహ ప్రవేశం చేస్తున్నా, దుకాణం/ఆఫీస్ ప్రారంభిస్తున్నా.. పూజకు ముందే వారు డబ్బులు డిమాండ్ చేస్తున్నారట. రోజుకు ఇద్దరు లేక ముగ్గురి నుంచి డబ్బులు వసూలు చేయడం మా దృష్టికి వచ్చింది. బాధితులు సంప్రదిస్తే హిజ్రాలను అదుపులోకి తీసుకుంటాం.

ప్ర: నిబంధనలు పాటించని పబ్స్, బార్ అండ్ రెస్టారెంట్?

ఆఫీసర్ : డీజేలు, డ్యాన్స్‌లతో ఇతరులకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. మొదటిసారి ఫిర్యాదు అందితే కేసు పెట్టి కౌన్సెలింగ్ ఇస్తాం. రెండోసారి రిపీట్ అయితే సీజ్ చేస్తాం.

ప్ర : ప్రజలకు మీరు ఇచ్చే సందేశం?

ఆఫీసర్ : ప్రజలు ఎలాంటి భయం లేకుండా హాయిగా జీవించేలా పోలీసులు పహారా కాస్తున్నారన్న విషయం గుర్తించాలి. 24/7 పెట్రోలింగ్ వాహనాలు నిత్యం బస్తీలు, కాలనీల్లోనే ఉంటాయి. పోలీస్ స్టేషన్ నంబర్ 8712663149, అలాగే నా నంబర్ 9490617123. యాక్సిడెంట్, గొడవ జరిగినా, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ ఇలా ఏదైనా పోలీసులకు సమాచారం ఇస్తే నిమిషాల వ్యవధిలో అక్కడకు చేరుకుంటాం.

బాలుడి కిడ్నాప్.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

జీడిమెట్ల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): తల్లి పొత్తిళ్లలో నిద్రపోతున్న ఎనిమిది నెలల చిన్నారి బాలుడిని కిడ్నాప్ చేసిన ఇద్దరు వ్యక్తులను బాలానగర్ జోన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కిడ్నాప్ వ్యవహారంపై మంగళవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ కె.సురేష్‌కుమార్, అడిషినల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ జి.హన్మంతరావులు వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కలివల గీత, రాదే దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఫతేనగర్ ప్రాంతంలో చెత్త ఏరుకుంటూ శివాలయం రోడ్డులోని ఫుట్‌పాత్‌పై జీవిస్తున్నారు. వీరికి శివమ్(8నెలలు), మరో బాలుడు ఉన్నారు. ఈ నెల 22వ తేదీ రాత్రి విపిన్ ఇండస్ట్రీస్ షట్టర్ ముందు ఫుట్‌పాత్‌పై ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రపోయారు. తెల్లవారుజామున 2.30గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తల్లి పక్కన పడుకున్న శివమ్‌ను కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారు. అన్నిచోట్ల వెతికినా బాలుడి ఆచూకీ తెలియకపోవడంతో సనత్‌నగర్ పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాలుడి ఆచూకీ కోసం టీంలు ఏర్పాటు చేసి సీసీ ఫుటేజ్‌ల ద్వారా ఇద్దరు వ్యక్తులు బాలుడిని కిడ్నాప్ చేసినట్టు నిర్ధారించారు. ఆధారాలతో బీహార్‌లోని చాప్ర జిల్లాకు చెందిన సత్యనారాయణరామ్(43),సన్నీ కుమార్ పాండే(24)లుగా గుర్తించారు. వీరు బాలానగర్ గౌతమ్‌నగర్‌లో ఉంటున్నట్టు తెలుసుకున్నారు. పోలీసుల విచారణలో కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సత్యనారాయణరామ్‌కు వివాహం జరిగిన ఇరవై ఏళ్లు అయినా పిల్లలు కలుగలేదు. దీంతో పిల్లలపై మమకారం పెంచుకున్న ఇతడు ఈ నెల 22న రాత్రి తల్లి పక్కలో నిద్రిస్తున్న బాలుడిని సన్నీకుమార్ పాండేతో కలిసి కిడ్నాప్ చేశారు. బాలుడు ఏడ్వకుండా ఉండేందుకు తనతో పాటు పాలడబ్బాను కూడా తీసుకువచ్చినట్టు పోలీసులకు తెలిపాడు. కిడ్నాప్‌కు పాల్పడిన ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. సకాలంలో కిడ్నాప్ అయిన బాలుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని డీసీపీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్



తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా చేరిన బాలుడు

భవనం పైనుంచి పడిన వ్యక్తికి గాయాలు

గాజులరామారం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్న వ్యక్తి భవనం పైనుంచి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సంగారెడ్డి జిల్లా, కోహీర్‌మండల్, పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన గాడిసింగారపు చిట్టిరాజు(32) సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ, అదే ప్రాంతంలోని చివరి బస్టాప్‌లో నివాసం ఉంటున్నాడు. శ్రీరామ్‌నగర్ కాలనీలో ఉంటున్న తెలిసిన వారి ఇంటికి మంగళవారం వచ్చిన అతడు భవనం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్రగాయాలపాలైన చిట్టిరాజును గమనించిన స్థానికులు మల్లారెడ్డి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సూరారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

చెరువులో శవమై కనిపించిన వృద్ధురాలు



మృతురాలు లక్ష్మి (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓ వృద్ధురాలు ఇంటి నుంచి తప్పిపోయి, చెరువులో శవమై కనిపించింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారం చంద్రగిరినగర్‌లో బడాలి లక్ష్మి(59) నివాసం ఉంటుంది. ఈమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. సుభాష్‌నగర్ రామ్‌రెడ్డి నగర్‌లో చిన్న కుమారుడు శ్రీనివాస్ వద్దకు ఈ నెల 22న వచ్చింది. సాయంత్రం ఇంచి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మంగళవారం ఫాక్స్‌సాగర్ చెరువులో శవమై కనిపించడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అలాగే మృతురాలు తప్పిపోయిందని వాట్సాప్ గ్రూప్‌ల్లో చూసిన స్థానికులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమె కుమారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కొన్ని రోజుల నుంచి మా తల్లికి మతిస్థిమితం సరిగా లేదని, కల్లు తాగే అలవాటు ఉందని, ప్రమాదవశాత్తు ఫాక్స్‌సాగర్‌లో పడి మృతి చెంది ఉండవచ్చునని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్లు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యకరమైన జీవితం ప్రతీఒక్కరి సొంతమవుతుందని అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోశాధికారి పీ.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 13వ ఫేజ్‌లోని అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆరోగ్య జీవన విధానం-దీర్ఘకాలిక జీవితం అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.ఎస్.ఎన్ మూర్తి రోజువారి ఆహారపు అలవాట్లలో భాగంగా నూనె వాడకం ప్రధాన అంశంగా చెప్పారు. అలాగే వివిధ దేశాల్లో ఉన్న ఆహారపు అలవాట్ల గురించి తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.పాపారావు, ఉపాధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి కె.ఎ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రాములునాయక్ తల్లి పార్థీవదేహానికి పూలమాల వేసి సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, శ్రవణ్‌కుమార్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ మోతినగర్ రాములు తల్లి మృతిచెందగా పార్థీవదేహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, అంబటి శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో వసతులు కల్పించాలంటూ వినతి



కార్పొరేటర్ సబీహ బేగంకు వినతిపత్రం అందజేస్తున్న మసీదు ప్రతినిధి

అల్లాపూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు మసీదుల ప్రతినిధులు మంగళవారం కార్పొరేటర్ సబీహ బేగంను కలిసి రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మసీదుల్లో సదుపాయాలు కల్పించాలని వినతి పత్రాలను అందించారు. వేసవి దృష్ట్యా ఉపవాస సమయాల్లో నీటి కొరత లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా సరఫరా అయ్యేలా చూడాలని వారు కార్పొరేటర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్, ఉపవాసాల్లో ఉండేవారికి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కేపీహెచ్‌బీలో స్పోర్ట్స్ మీట్



స్పోర్ట్స్‌మీట్‌లో టాస్ వేస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను భాగస్వామ్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఈ మేరకు మంగళవారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్‌మీట్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు స్పోర్ట్స్‌మీట్‌లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు జిల్లా అక్షయ్, సుకుమార్, అహ్మద్, వర్షిత్, రాధ తదితరులు పాల్గొన్నారు.

బయో ఆసియా...
ఆవిష్కరణలు అదుర్స్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభమైన లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ ఫోరమ్ బయో ఆసియా సదస్సు 22వ ఎడిషన్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ ట్రేడ్ షో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పలు స్టాల్స్‌ను పరిశీలిస్తే..

ప్రయోగాలకు ఎలుకలు అందిస్తాం



వ్యాక్సిన్‌లు లేదంటే ప్రాణ రక్షక ఔషధాల పనితీరును ముందుగా పరీక్షించేది మానవ జన్యు నిర్మాణానికి దగ్గరలో ఉన్న ఎలుకలు, కోతులు వంటి వాటిపైనే. ప్రీ క్లినికల్ ట్రయల్స్‌కు ఇప్పటికీ ఎలుకలపై ఆధారపడుతుంటారు. నిర్దిష్టమైన సమస్యను లక్ష్యంగా చేసుకుని ప్రయోగాలు చేసే కంపెనీల కోసం ఎలుకలలో జన్యు పరివర్తన చేసి ఇచ్చే సంస్థ జనీవర్ ల్యాబ్స్. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. ప్రస్తుతం మనిషి కాలేయానికి దగ్గరగా ఉండే రీతిలో కాలేయం కలిగిన ఓ ఎలుకను అభివృద్ధి చేశామని, కాలేయ వ్యాధులపై పరిశోధనలకు ఇది తోడ్పడుతుందని ఆ సంస్థ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ హెడ్ లిలీ పేర్కొంటున్నారు. బెంగళూరులో పదేళ్లుగా ఉంటున్న ఆమెకు హైదరాబాద్‌లోని పలు కంపెనీలకు సైతం తాము వీటిని సరఫరా చేశామంటున్నారు.

ప్రొటీన్ సీక్వెన్సింగ్‌ను సులభంగా చేస్తోంది



ప్రోటీన్ సీక్వెన్సింగ్ అనేది చాలా వరకూ ఫార్మా ల్యాబ్‌లతో పాటుగా డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లలోనూ కనిపిస్తుంది. గతంలో ప్రోటీన్ సీక్వెన్సింగ్ చేయాలంటే సమయం, ఖర్చుతో కూడుకోవడంతో పాటుగా ఫలితాలపై కూడా సందేహం ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్యలకు చెక్ పెడుతూ ప్లాటినం ప్రోటీన్ సీక్వెన్సర్ తీసుకువచ్చామంటున్నారు క్వాంటమ్ డాట్ ఎస్ఐ ప్రతినిధులు. దీనికోసం ప్రత్యేకంగా ల్యాబ్ అవసరం లేదని, నైపుణ్యం కూడా పెద్దగా అవసరం లేదంటున్నారు.

స్మార్ట్ రీయూజబల్ నోట్ బుక్

ఏఐతో పనిచేసే స్మార్ట్ రీ యూజబల్ నోట్ బుక్‌ను విడుదల చేసింది క్వాడ్రిక్ ఐటీ సంస్థ. టీ హబ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థ రీనోట్ ఏఐ పేరిట దీనిని విడుదల చేసింది. మీరు మీ నోట్స్‌తో మాట్లాడే అవకాశం కల్పించే ఈ రీనోట్, మీకు కావాలనుకుంటే అదనపు సమాచారం కూడా అందిస్తుంది. ఈ నోట్‌బుక్ వాటర్‌ప్రూఫ్, చిరగదు. డాటా ఎప్పటికీ మీ బుక్‌లోనే ఉంటుంది. దీని ధర రూ.999. కానీ, ఆఫర్‌లో భాగంగా రూ.499 అందిస్తున్నారు.

ప్యాకేజింగ్‌లోనూ పర్యావరణ పరిరక్షణ

వ్యాక్సిన్‌ల ప్యాకేజింగ్‌లకు ఉష్ణోగ్రత నియంత్రణ తప్పనిసరని ప్లానెట్ ప్రొటెక్టర్ సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఊలుతో తయారుచేసిన ప్యాకేజింగ్ బాక్స్‌లను వీరు బయో ఆసియా సదస్సులో భాగంగా ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతానికి ఆస్ట్రేలియాలో మాత్రమే కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ తమ మలి మజిలీగా హైదరాబాద్‌ను ఎంచుకుంది. త్వరలోనే ఇక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుందని సంస్థ ప్రతినిధి నమిత బంకా తెలిపారు.



రాయదుర్గం: విద్యుత్ కాంతుల్లో జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో.. ఆలయం



బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్‌లో ఏర్పాటు చేసిన 16 అడుగుల రుద్రాక్ష శివలింగం

శైవక్షేత్రాలు ముస్తాబు

● నేడు మహాశివరాత్రి పర్వదినం

మహాశివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం పర్వదినం సందర్భంగా శివపార్వతులకు విశేష పూజలు నిర్వహిస్తారు. భక్తులు భారీగా తరలి రానున్న నేపథ్యంలో శివాలయాలతో పాటు ఇతర దేవతామూర్తుల ఆలయాల వద్ద ముందస్తు ఏర్పాట్లు చేశారు. కాగా, మంగళవారం నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ముందస్తు మహోత్సవాలను నిర్వహించారు. పలువురు రాజకీయ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.



భెల్‌కాలనీ: త్రయంబక రుద్రపారాయణం చేస్తున్న భక్తులు





యోగేశ్వరస్వామి దేవస్థానంలో విశేషపూజలు చేస్తున్న అర్చకులు

● పూలు, పండ్లకు డిమాండ్



ఫలాల బండి వద్ద బేరమాడుతున్న మహిళలు



పూలదండలను సిద్ధం చేస్తూ..

చందానగర్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పూలు, పండ్లకు డిమాండ్ ఏర్పడింది. అర్బన్ ఏరియా నుంచే గాక గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యాపారులు పూలను తీసుకుని వచ్చారు. కిలో పూలు రూ.200 నుంచి రూ. 250 వరకు, పూలదండ ఒక్కొక్కటీ రూ. 300లకు విక్రయిస్తున్నారు. అలాగే పండ్ల ధరలు కూడా పెంచి అమ్ముతున్నారు. పూజల్లో వాటి అవసరం ఉండటంతో తప్పనిసరిగా మహిళలు, భక్తులు కొనుగోలు చేస్తున్నారు.

ఒక్క రోజే రూ. 52 లక్షల పన్ను వసూళ్లు

గచ్చిబౌలి,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగుస్తుండటంతో టాక్స్ వసూళ్లలో రోజువారిగా టార్గెట్ విధిస్తున్నామన్నారు. సిబ్బంది నిరంతరం ప్రజల్లో తిరుగుతూ మొండి బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేస్తున్నారన్నారు. మంగళవారం రూ. 52లక్షలు వసూళ్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాపర్టీ పరిష్కార వేదికల ద్వారా ఆస్తిపన్నులు చెల్లించే వారికిఏమైనా సమస్యలు ఉంటే జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు అక్కడికక్కడే పరిష్కరిస్తారని డీసీ తెలిపారు.

ఆకట్టుకుంటున్న 'చేనేత హ్యాండ్లూమ్'

హైదర్‌నగర్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హెచ్ఎంటీహిల్స్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన కళాసిల్క్ మెగా చేనేత హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఇందులో చీరలు, ఇతర వస్త్రాలు అభిరుచులకు అనుగుణంగా ఉన్నాయి. అన్ని వర్గాల వారికి నచ్చే విభిన్న రకాల వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాసిల్క్ నిర్వాహకులు వికాస్ మాట్లాడుతూ, సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలనే అందరూ ధరించాలన్నారు. వచ్చేనెల 10తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతోందన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

హైదర్‌నగర్,ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమాజంలో జరుగుతున్న మంచి, చెడుపట్ల అవగాహన కలిగివుండాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ పుష్పాన్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శంషిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల ఏర్పడే చెడు ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కళాశాలలో జాతీయ సెమినార్

రాయదుర్గం,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ అనే పదం నిత్యం నూతనమైందని, ప్రాచీన కాలంలోనే మనిషి రవాణా సాధన కోసం చక్రాన్ని కనిపెట్టడం వలన ఈరోజు కోట్లాది మైళ్ల దూరాన్ని వేగంగా చేరుకోవడానికి సాధ్యమైందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సుస్థిర అభివృద్ధి సాధనలో కృత్రిమ మేథ డిజిటల్ సాంకేతికత అవసరంపై జాతీయ సెమినార్ నిర్వహించారు.

ఎలక్ట్రికల్, సీఎస్‌సీ కోర్సుల్లో ఉచిత శిక్షణ

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ విద్యార్థులకు ఆధునిక ఎలక్ట్రికల్, సీఎస్‌సీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఇన్వల్యూట్ ఇనిస్టిట్యూట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలా త్రిపుర తెలిపారు. ఐటీఐ పూర్తి చేసుకున్న వారికి శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంలో యంత్రాల నిర్వహణపై మెలకువలు నేర్పిస్తామన్నారు. ఐటీఐ పాస్ లేదా ఫెయిలైన 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్న యువత అర్హులన్నారు. వివరాల కోసం 98495-56522, 77993-88732 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే



సీసీరోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. రూ.1.30కోట్లతో కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్, ప్రేమ్‌నగర్‌లో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందునిలుపుతామన్నారు. మార్తాండ్‌నగర్, ప్రేమ్‌నగర్‌లో సీసీరోడ్లు పూర్తయితే అంతర్గత రహదారులు పూర్తి అవుతాయని, స్థానికంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

● శేరిలింగంపల్లిలో... భాగ్యలక్ష్మి ఫేజ్-2, ఆలిండ్‌కాలనీలో రూ.65లక్షల అంచనాతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

అభివృద్ధి పనులకు రూ. 15 లక్షలు

చందానగర్: కాలనీలోని పార్క్ అభివృద్ధి కోసం ఎస్‌డీఎఫ్ ఫండ్ ద్వారా రూ.10లక్షలు, కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మరో రూ.5లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చందానగర్ డివిజన్ శంకర్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం ఆయన అభినందించారు. కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు.

హలీం వ్యాపారులు నాణ్యత పాటించాలి : అధికారులు

గచ్చిబౌలి,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): రంజాన్ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్‌లోని అన్ని సర్కిళ్లలో ఉన్న హలీం వ్యాపారులు పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని శేరిలింగంపల్లి జోనల్ అధికారులు తెలిపారు. మంగళవారం జోనల్ కార్యాలయంలో హలీం వ్యాపారులతో కలిసి వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మేకలు, గొర్రెలను స్లాటర్ హౌస్‌లోనే వధించాలన్నారు. పూర్తి ఆరోగ్యంగా ఉన్న వాటినే హలీంకు ఉపయోగించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధంగా వ్యాపారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదార్థం తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తే జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బాసిత్, వెటర్నీ అధికారులు, అసిస్టెంట్ సిటీప్లానర్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్కర్స్ యూనియన్ మహాసభలకు తరలిరండి

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్రస్థాయి మహాసభకు ప్రతీభవన నిర్మాణ కార్మికుడు తరలిరావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నీరుడు సాయిలు, బోయిన ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. బీహెచ్ఈఎల్ కాలనీలో గల అధికార కార్మిక సంఘం వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జిల్లా నాయకులతో కలిసి ఆయన.. మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఏప్రిల్21, 22వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌తో రాష్ట్రస్థాయి తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభ జరుగుతోందన్నారు. దశాబ్దాలుగా భవననిర్మాణ కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పదికోట్ల మంది నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారన్నారు. నిత్య ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చి వారి భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజం, నాయకులు సి. ప్రవీణ్, కె.మునలయ్య, సుబ్బారావు, రాజు, నగేష్ యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులను విస్మరించారు : డాక్టర్ మాధవరెడ్డి

చందానగర్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): శేరిలింగపల్లి నియోజకవర్గం పరిధిలో కొన్ని పార్కులు అధ్వానంగా తయారయ్యాయని, ఎందుకు పనికి రాకుండా పోయాయని జనసేన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్.మాధవరెడ్డి తెలిపారు. హఫీజ్‌పేట్ డివిజన్‌లోని హుడా కాలనీలోని పార్క్‌ను నమస్తే శేరిలింగంపల్లి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పార్క్‌లో చెత్తాచెదారంతో నిండి ఉందన్నారు. హుడా కాలనీ పార్క్‌లో రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాగా మారిందన్నారు. వేసవి లోపు పార్కు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజాపతినిధులు ఇంత వరకు ఇటు వైపు కన్నెత్తి చూడలేదని స్థానికులు పేర్కొన్నారని తెలిపారు. మౌలిక వసతులు కల్పించకుంటే పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

బయో ఆసియా...
ఆవిష్కరణలు అదుర్స్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభమైన లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ ఫోరమ్ బయో ఆసియా సదస్సు 22వ ఎడిషన్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ ట్రేడ్ షో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పలు స్టాల్స్‌ను పరిశీలిస్తే..

ప్రయోగాలకు ఎలుకలు అందిస్తాం



వ్యాక్సిన్‌లు లేదంటే ప్రాణ రక్షక ఔషధాల పనితీరును ముందుగా పరీక్షించేది మానవ జన్యు నిర్మాణానికి దగ్గరలో ఉన్న ఎలుకలు, కోతులు వంటి వాటిపైనే. ప్రీ క్లినికల్ ట్రయల్స్‌కు ఇప్పటికీ ఎలుకలపై ఆధారపడుతుంటారు. నిర్దిష్టమైన సమస్యను లక్ష్యంగా చేసుకుని ప్రయోగాలు చేసే కంపెనీల కోసం ఎలుకలలో జన్యు పరివర్తన చేసి ఇచ్చే సంస్థ జనీవర్ ల్యాబ్స్. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. ప్రస్తుతం మనిషి కాలేయానికి దగ్గరగా ఉండే రీతిలో కాలేయం కలిగిన ఓ ఎలుకను అభివృద్ధి చేశామని, కాలేయ వ్యాధులపై పరిశోధనలకు ఇది తోడ్పడుతుందని ఆ సంస్థ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ హెడ్ లిలీ పేర్కొంటున్నారు. బెంగళూరులో పదేళ్లుగా ఉంటున్న ఆమెకు హైదరాబాద్‌లోని పలు కంపెనీలకు సైతం తాము వీటిని సరఫరా చేశామంటున్నారు.

ప్రొటీన్ సీక్వెన్సింగ్‌ను సులభంగా చేస్తోంది



ప్రోటీన్ సీక్వెన్సింగ్ అనేది చాలా వరకూ ఫార్మా ల్యాబ్‌లతో పాటుగా డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లలోనూ కనిపిస్తుంది. గతంలో ప్రోటీన్ సీక్వెన్సింగ్ చేయాలంటే సమయం, ఖర్చుతో కూడుకోవడంతో పాటుగా ఫలితాలపై కూడా సందేహం ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్యలకు చెక్ పెడుతూ ప్లాటినం ప్రోటీన్ సీక్వెన్సర్ తీసుకువచ్చామంటున్నారు క్వాంటమ్ డాట్ ఎస్ఐ ప్రతినిధులు. దీనికోసం ప్రత్యేకంగా ల్యాబ్ అవసరం లేదని, నైపుణ్యం కూడా పెద్దగా అవసరం లేదంటున్నారు.

స్మార్ట్ రీయూజబుల్ నోట్ బుక్



ఏఐతో పనిచేసే స్మార్ట్ రీ యూజబుల్ నోట్ బుక్‌ను విడుదల చేసింది క్వాడ్రిక్ ఐటీ సంస్థ. టీ హబ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థ రీనోట్ ఏఐ పేరిట దీనిని విడుదల చేసింది. మీరు మీ నోట్స్‌తో మాట్లాడే అవకాశం కల్పించే ఈ రీనోట్, మీకు కావాలనుకుంటే అదనపు సమాచారం కూడా అందిస్తుంది. ఈ నోట్‌బుక్ వాటర్‌ప్రూఫ్, చిరగదు. డాటా ఎప్పటికీ మీ బుక్‌లోనే ఉంటుంది. దీని ధర రూ.999. కానీ, ఆఫర్‌లో భాగంగా రూ.499 అందిస్తున్నారు.

ప్యాకేజింగ్‌లోనూ పర్యావరణ పరిరక్షణ

వ్యాక్సిన్‌ల ప్యాకేజింగ్‌లకు ఉష్ణోగ్రత నియంత్రణ తప్పనిసరని ప్లానెట్ ప్రొటెక్టర్ సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఊలుతో తయారుచేసిన ప్యాకేజింగ్ బాక్స్‌లను వీరు బయో ఆసియా సదస్సులో భాగంగా ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతానికి ఆస్ట్రేలియాలో మాత్రమే కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ తమ మలి మజిలీగా హైదరాబాద్‌ను ఎంచుకుంది. త్వరలోనే ఇక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుందని సంస్థ ప్రతినిధి నమిత బంకా తెలిపారు.

డీఎన్ఏ ప్రొఫైలింగ్ అందుబాటులోకి : ఏజిలెంట్ టెక్నాలజీ

మన శరీరం పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే డీఎన్ఏ ప్రొఫైలింగ్ చేయించుకోవాలి. ఇలా చేయడం ద్వారా రాబోయే ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించడం, చికిత్స అందించడం సులభతరం అవుతుంది. ఏజిలెంట్ టెక్నాలజీ డీఎన్ఏ విశ్లేషణకు అవసరమైన యంత్రాలను సమకూర్చుతుంది. వీటిని ప్రముఖ ఆస్పత్రులు, పరిశోధన సంస్థలకు అందిస్తున్నాం.

ఫార్మా, క్లినికల్ ట్రయల్స్‌లో ఏఐ సహకారం : కోగెనిక్ ఏఐ

కృత్రిమమేథ సహకారంతో ఫార్మా రంగంలో ఔషధాల తయారీ, క్లినికల్ ట్రయల్స్ పరిశోధనలను సులభంగా నిర్వహించే అవకాశాన్ని కోగెనిక్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఔషధాల తయారీతోపాటు వాటి వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితాలను కృత్రిమ మేథ ద్వారా గణించి, ప్రభుత్వ నిబంధనలకు తగిన విధంగా నివేదికను రూపొందించే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు సంస్థ కో ఫౌండర్ రమేష్ సేత్ తెలిపారు.

ఎక్కడికైనా తీసుకెళ్లగలిగే ఈజీ సర్వర్ రూమ్



ఐటీ, ఫార్మా సంస్థలు తమ కంప్యూటర్లను, అందులో ఉన్న సమాచారాన్ని భద్రపరుచుకునేందుకు సర్వర్లు కీలకం. వెర్టివ్ సర్వర్ రూమ్‌ను అన్ని భద్రత ఏర్పాట్లతోపాటు సులభంగా ఒకచోట నుంచి మరో చోటికి తీసుకెళ్ల వచ్చని తయారీ దారులు తెలిపారు. ప్లగ్ అండ్ ప్లే తరహాలో సర్వర్ రూములు రూపొందిస్తున్నామని, ఆయా సంస్థలకు అవసరమైన విధంగా కస్టమైజేషన్ చేసి అందిస్తామన్నారు.

రూ.4,030 కోట్లతో
రతన్‌టాటా రోడ్డు

- 41.50 కిమీల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి
- 28వ తేదీ నుంచి టెండర్లు



రతన్ టాటా రోడ్డు (చిలకపచ్చ రంగులో ఉన్న గీత)

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్‌లోని రావిర్యాల(టాటా ఇంటర్ చేంజ్) నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా ఆమన్‌గల్ వద్ద ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారికి రాష్ట్ర ప్రభుత్వం రతన్‌టాటా రోడ్డుగా పేరు పెట్టింది. ఈ రోడ్డును రూ.4,030 కోట్లతో నిర్మించనున్నారు. 41.50 కి.మీ.ల పొడవు ఉండే ఈ రతన్ టాటా రహదారి నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో రూ.1,665 కోట్లతో ఓఆర్ఆర్ రావిర్యాల(టాటా ఇంటర్‌చేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.2 కి.మీ దూరం రోడ్డు నిర్మాణం చేపడతారు. రెండోదశలో రూ.2,365 కోట్లతో మీర్‌ఖాన్‌పేట(ఫ్యూచర్‌సిటీ) నుంచి ఆర్ఆర్ఆర్ (ఆమన్‌గల్) వరకు 22.30 కి.మీ దూరం రహదారి నిర్మాణం చేయనున్నారు. ఈ రహదారి నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం హెచ్ఎండీఏకు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) సంస్థలకు అప్పగించింది. ఈ నేపథ్యంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను ఫిబ్రవరి 28 నుంచి స్వీకరిస్తామని హెచ్ఎండీఏ మంగళవారం ప్రకటించింది. టెండర్ వివరాలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. సాంకేతిక బిడ్లను మార్చి 21న తెరుస్తామని హెచ్ఎండీఏ వెల్లడించింది.

శివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు


నేడు శివరాత్రి పర్వదినం



పేట్‌బషీరాబాద్‌లోని శ్రీదుర్గాచితంబరనటేశ్వరస్వామి దేవాలయం



కాశీవిశ్వేశ్వరాలయంలో స్వామివారు



మార్కండేయ దేవాలయంలో శివుడు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు పూజలందుకునేందుకు కుత్బుల్లాపూర్ పరిధిలోని శైవక్షేత్రాలు సిద్ధమయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాట్లను చేశారు. పేట్‌బషీరాబాద్‌లోని దుర్గాచితంబరనటేశ్వరస్వామి దేవాలయం, కాశీవిశ్వేశ్వరాలయాల్లో తెల్లవారుజాము నుంచి అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలియజేశారు. ఆలయాల వద్ద రంగురంగుల దీపాలు, పందిర్లను ఏర్పాటు చేశారు. శ్రీదుర్గాచితంబరనటేశ్వరస్వామి దేవాలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ ఆలయంలో స్వామివారిని ఒకసారి దర్శించుకుంటే తమ కోరికలు నెరవేరతాయనే నమ్మకం భక్తులకు ఉంది. జీడిమెట్ల గ్రామంలోని శ్రీమల్లిఖార్జున ఆలయంలో బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు ఒగ్గు కళాకారులతో నిర్వహిస్తారు.



భక్తుల కోసం బారికేడ్లు



ఎంఎస్‌రెడ్డినగర్‌లో ముస్తాబైన శివాలయం

చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

- పాపయ్యకుంటలో గుర్రపు డెక్కను తొలగించాలి
- పట్టించుకోని పాలకులు
- పెరిగిన దోమల బెడద



నిజాంపేట్ 7వ డివిజన్‌లో గుర్రపు డెక్కతో నిండిన పాపయ్యకుంట

నిజాంపేట్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): చెరువులో చేరుతున్న డ్రైనేజీ నీరు, దానికి తోడుగా ఏపుగా పెరిగిన గుర్రపు డెక్క, ఈ రెండింటికి తోడుగా దోమలు బెడదతో ఆ చెరువు దరిదాపుల్లోని కాలనీ ప్రజలు లబోదిబోమంటున్నారు. ఎప్పటికప్పుడు గుర్రపు డెక్కను తొలగించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుంది. తుర్క చెరువు నీరు కాలువల ద్వారా పాపయ్యకుంటకు చేరుతోంది. ఈ పాపయ్యకుంటలో చేరిన నీరు అలుగు నుంచి శ్రీనివాస్‌నగర్ మీదుగా అంబీర్‌చెరువులోకి, అక్కడ నుంచి నేరుగా కూకట్‌పల్లి నాలాలో కలుస్తూ హుస్సేన్‌సాగర్‌కు వెళుతుంది. పాపయ్యకుంట చెరువు 5 ఎకరాల్లో విస్తరించి ఉండగా, చెరువు చుట్టూ వెలిసిన ఆక్రమణలతో ప్రస్తుతం రెండు మూడు ఎకరాలకు చేరింది. దీని పక్కనే మధురానగర్ కాలనీ, శ్రీనివాసనగర్ వంటి కాలనీలు కొంత పార్కు, చెరువు అంచు నుంచి రోడ్డును ఏర్పాటు చేశారు. పెరిగిన కాలనీల నుంచి మురుగు నీరంతా చెరువులో చేరుతుంది. దీంతో గుర్రపుడెక్క విపరీతంగా పెరిగింది.

గతంలో ఎప్పుడో ఒకసారి గుర్రపుడెక్కను తొలగించిన అధికారులు, ఆ తర్వాత దీన్ని తొలగించాలన్న ఆలోచన వారికి రావడంలేదు. అసలు దీనిని పట్టించుకునే నాధుడే కరువై కుంట పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు ఈ పాపయ్యకుంట పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



పాపయ్యకుంట పూర్తిగా మురికి నీటితో కలుషితమైంది. గుర్రపు డెక్క విపరీతంగా పెరిగింది. ఐదు సంవత్సరాల క్రితం ఒక్కసారి గుర్రపు డెక్కను నామమాత్రంగా తొలగించారు. అందులో చేరిన మురికి నీటి కారణంగా దోమలు బెడద, విపరీతంగా దుర్వాసన వస్తోంది. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్, మేయర్ ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. మున్సిపల్ కమిషనర్ దీనిపై దృష్టి సారించి, గుర్రపు డెక్కను తొలగించి, మురుగు నీరు చేరకుండా చూడాలి.

- ప్రసాద్, రమేష్, శివప్రసాద్, రామారావు, 7వ డివిజన్ శ్రీనివాసనగర్ వాసులు



పిస్తాహౌజ్ ఎదురుగా రాంగ్ రూట్‌లో వస్తున్న కారు, ఆటో



రాంగ్‌రూట్‌లో ఎదురెదురుగా వెళ్తున్న బైక్‌లు, ఆటో

రాంగ్ రూట్ ప్రయాణం - పొంచి ఉన్న ప్రమాదం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : సుచిత్ర నుంచి కొంపల్లి వరకు ఫ్లై ఓవర్ పనులు జరుగుతుండటంతో అధికారులు వాహనదారుల దారి మళ్లింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అయితే పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే సర్వీసు రోడ్డులో కొంపల్లికి ఇతర కాలనీలకు వెళ్లే ప్రయాణికులు రెనోవా హాస్పిటల్ సర్వీసు రోడ్డు నుంచి హైవేకు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు దాటుతున్నారు. దీంతో మేడ్చల్ నుంచి సుచిత్రకు వెళ్తున్న వాహనదారులు ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అంగడిపేట సర్వీసు రోడ్డు నుంచి పిస్తా హౌజ్‌కు ఎదురుగా రాంగ్‌రూట్‌లో వచ్చి జీడిమెట్ల వైపు వెళ్తున్నారు. ఇలాంటి రాకపోకలు సాగించకుండా ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు రోడ్డు పక్కన కందకాలను తవ్వించారు. అయినా వాహనదారులు డోంట్ కేర్ అంటూ వెళ్లడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ట్రాఫిక్ పోలీసులు రాంగ్‌రూట్ వాహనదారులపై దృష్టి పెట్టకపోవడం వల్లే ఇలా జరుగుతోందని అనుకుంటున్నారు. ద్విచక్ర వాహనదారులే కాకుండా ఆటోలు, కార్లు రాంగ్‌రూట్‌లో రాకపోకలు సాగిస్తుండటంతో హైవేపై వెళ్లే భారీ వాహనాలను ఢీకొట్టే అవకావముంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి అడ్డదారుల్లో వెళ్తున్న వాహనదారులపై కొరఢా ఝులిపించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

వేసవిలో ‘రక్షణ’ ఇలా

రంగారెడ్డినగర్ బస్తీ దవాఖాన డా.మృదుల

ఇంటర్వ్యూ



వేసవిపై అవగాహన కల్పిస్తున్న డా.మృదుల

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎండ వేడి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డినగర్ బస్తీ దవాఖాన వైద్యురాలు డా.మృదుల సూచించారు. మంగళవారం ఆమెను ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ నిర్వహించగా పలు విషయాలను తెలిపారు.

- **వేసవిలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలి?**

సాధ్యమైనంత మేరకు ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలి. అత్యవసర పరిస్థితిలో క్యాప్, గొడుగు, స్కార్ఫ్ ధరించాలి.

- **వడదెబ్బ తగులకుండా ఉండాలంటే?**

కాటన్ దుస్తులు ధరిస్తే ఎండ నుంచి ఉపశమనం పొందవచ్చు.

- **వేసవి నుంచి రక్షణ ఎలా?**

రోజూ పుష్కలంగా నీటిని తాగాలి. కొబ్బరి బొండాలు, నిమ్మరసం, ఓఆర్ఎస్ తీసుకోవడం ఉత్తమం. నీరు ఎక్కువగా లభించే పండ్లు, పండ్ల రసాలను తాగాలి. చెక్కర, సోడియం, ఆల్కహాల్, కెఫిన్ అధికంగా ఉండే పానీయాలను పరిమితంగా తీసుకోవాలి.

- **వేసవిలో నీటిని ఎక్కువగా తాగకపోవడం వల్ల కలిగే నష్టాలు?**

నీటిని ఎక్కువగా తాగకపోవడంతో చర్మం పొడి బారుతుంది. మూత్ర విసర్జన మందగిస్తుంది. నీటిని తక్కువగా తాగితే మూత్రం కొంచెంగా పసుపుగా మారి అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంటుంది.



విశ్వశాంతి స్కూల్ వీధి పక్కన దుకాణం ముందున్న కుక్కల గుంపు

నవోదయనగర్‌లో వీధి కుక్కల స్వైరవిహారం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నవోదయనగర్‌లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఏ వీధిలో చూసినా గుంపులుగా కలియదిరుగుతూ ఆ దారిన వెళ్లేవారి వెంటపడుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నవోదయనగర్ విశ్వశాంతి స్కూల్ వీధి పరిధుల్లో కుక్కలు ఎక్కువగా తిరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. రెండు రోజుల క్రితం విశ్వశాంతి స్కూల్ సమీపంలో ఓ ద్విచక్ర వాహనదారుడిని వెంబడించగా కింద పడి గాయాలకు గురైనట్లు పలువురు పేర్కొంటున్నారు. వీటి నియంత్రణకు సంబంధిత శాఖాధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమవుతుందని కాలనీ వాసులు ఆరోపిసున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని వేడుకుంటున్నారు.

క్రైమ్ వార్తలు

భవనం పైనుంచి పడి కూలీ మృతి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు రెండో అంతస్తు పైనుంచి పడి ఓ కూలీ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీనాథ్(25) బతుకుదెరువు కోసం వలస వచ్చి, గుండ్లపోచంపల్లిలోని ఓం శ్రీగెలాక్సీ అపార్టుమెంట్ వద్ద రేకుల షెడ్డులో తోటి కార్మికులతో కలిసి ఉంటున్నాడు. అతడు నిర్మాణ పనుల వద్ద కూలీగా పని చేస్తున్నాడు.

సోమవారం రాత్రి రెండో అంతస్తులో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి జారిపడి, సమీపంలో ఉన్న రీలింగ్‌వాల్‌కు ఉన్న సీకులకు అంగీ తగిలి, గొంతుక బిగుసుకుపోవడంతో ఊపిరాడక మరణించి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు శ్రీనాథ్‌తో కలిసి ఉన్న దినేష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

చెరువులో శవమై కనిపించిన వృద్ధురాలు



మృతురాలు లక్ష్మి (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓ వృద్ధురాలు ఇంటి నుంచి తప్పిపోయి, చెరువులో శవమై కనిపించింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారం చంద్రగిరినగర్‌లో బడాలి లక్ష్మి(59) నివాసం ఉంటుంది. ఈమెకు ఇద్దరు కుమారులు. సుభాష్‌నగర్ రామ్‌రెడ్డినగర్‌లో ఉన్న చిన్న కుమారుడు శ్రీనివాస్ వద్దకు ఈ నెల 22న వచ్చింది. సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మంగళవారం ఫాక్స్‌సాగర్ చెరువులో శవమై కనిపించడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అలాగే మృతురాలు తప్పిపోయిందని వాట్సాప్ గ్రూప్‌ల్లో చూసిన స్థానికులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమె కుమారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కొన్ని రోజుల నుంచి మా తల్లికి మతిస్థిమితం సరిగా లేదని, కల్లు తాగే అలవాటు ఉందని, ప్రమాదవశాత్తు ఫాక్స్‌సాగర్‌లో పడి మృతి చెంది ఉండవచ్చునని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడిన వ్యక్తికి గాయాలు

గాజులరామారం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్న వ్యక్తి భవనం పైనుంచి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా, కోహీర్‌మండల్, పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన గాడిసింగారపు చిట్టిరాజు(32) సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ, అదే ప్రాంతంలోని చివరి బస్టాప్‌లో నివాసం ఉంటున్నాడు.

శ్రీరామ్‌నగర్ కాలనీలో నివాసముంటున్న తెలిసినవారి ఇంటికి మంగళవారం వచ్చిన అతడు భవనం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్రగాయాలపాలైన చిట్టిరాజును స్థానికులు మల్లారెడ్డి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సూరారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నిజాంపేట్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): తప్పతాగి రోడ్డుపక్కన పడి ఉన్న గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి తప్పతాగి ఈ నెల 20న రాజీవ్ గృహకల్ప నుంచి ప్రగతినగర్ వైపుకు వెళ్లే దారిలో హారిక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన పడి ఉన్నాడు. స్థానికులు బాచుపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో అతడిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మంగళవారం మృతి చెందాడు. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి కిడ్నాప్.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్

జీడిమెట్ల, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): తల్లి పొత్తిళ్లలో నిద్రపోతున్న ఎనిమిది నెలల చిన్నారి బాలుడిని కిడ్నాప్ చేసిన ఇద్దరు వ్యక్తులను బాలానగర్ జోన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కిడ్నాప్ వ్యవహారంపై మంగళవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ కె.సురేష్‌కుమార్, అడిషినల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ జి.హన్మంతరావులు వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కలివల గీత, రాదే దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఫతేనగర్ ప్రాంతంలో చెత్త ఏరుకుంటూ శివాలయం రోడ్డులోని ఫుట్‌పాత్‌పై జీవిస్తున్నారు. వీరికి శివమ్(8నెలలు), మరో బాలుడు ఉన్నారు. ఈ నెల 22వ తేదీ రాత్రి విపిన్ ఇండస్ట్రీస్ షట్టర్ ముందు ఫుట్‌పాత్‌పై ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రపోయారు. తెల్లవారు జామున 2.30గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తల్లి పక్కన పడుకున్న శివమ్‌ను కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారు. అన్నిచోట్ల వెతికినా బాలుడి ఆచూకీ తెలియకపోవడంతో సనత్‌నగర్ పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాలుడి ఆచూకీ కోసం టీంలు ఏర్పాటు చేసి సీసీ ఫుటేజ్‌ల ద్వారా ఇద్దరు వ్యక్తులు బాలుడిని కిడ్నాప్ చేసినట్టు నిర్ధారించారు. ఆధారాలతో బీహార్‌లోని చాప్ర జిల్లాకు చెందిన సత్యనారాయణరామ్(43),సన్నీ కుమార్ పాండే(24)లుగా గుర్తించారు. వీరు బాలానగర్ గౌతమ్‌నగర్‌లో ఉంటున్నట్టు తెలుసుకున్నారు. పోలీసుల విచారణలో కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

సత్యనారాయణరామ్‌కు వివాహం జరిగిన ఇరవై ఏళ్లు అయినా పిల్లలు కలుగలేదు. దీంతో పిల్లలపై మమకారం పెంచుకున్న ఇతడు ఈ నెల 22న రాత్రి తల్లి పక్కలో నిద్రిస్తున్న బాలుడిని సన్నీకుమార్ పాండేతో కలిసి కిడ్నాప్ చేశారు. బాలుడు ఏడ్వకుండా ఉండేందుకు తనతో పాటు పాలడబ్బాను కూడా తీసుకువచ్చినట్టు పోలీసులకు తెలిపాడు. కిడ్నాప్‌కు పాల్పడిన ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు.



తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా చేరిన బాలుడు

సకాలంలో కిడ్నాప్ అయిన బాలుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని డీసీపీ అభినందించారు.



మైనర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మైనర్లకు వాహనాలిచ్చి ఇబ్బందులు పడొద్దు

- అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలిచ్చి తల్లిదండ్రులు ఇబ్బందులు పడొద్దని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై కొంపల్లి, జీడిమెట్ల గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ద్విచక్ర వాహనాలు నడిపిస్తున్న పదిమంది మైనర్లు, ఐదుగురు లైసెన్సులు లేకుండా వాహనం నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చట్టాల ప్రకారం మైనర్లపై కేసులను నమోదు చేస్తే తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పిల్లల దినచర్యపై తల్లిదండ్రుల దృష్టి నిలపాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.